క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

కొమరాడ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి శ్యామల అధ్యక్షతన మంగళవారం ఉదయం సర్వసభ్య సమావేశం నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ మల్లికార్జునరావు ఒక ప్రకట నలో తెలిపారు. మండల పరిషత్ సభ్యులతో పాటు మండలంలోని అన్ని శాఖల అధి కారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడిగా మోహనరావు



పాలకొండ: పాలకొండ డివిజన్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా పట్టణానికి చెందిన జరజాన మోహ నరావు నియమితుల య్యారు. ఆర్డీఓ చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీటీలు మెంబర్లుగా ఉండారు. ఎస్సీ సామా జికవర్గం నుంచి మోహనరావును నామినేటెడ్ సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది. దీనిపై మోహనరావు స్పందిస్తూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్సీ పాలవ లస విక్రాంత్, ఎమ్మెల్యే కళావతికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్సై రాజేష్

సీతానగరం: మండల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా బదిలీపై వచ్చిన రాజేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతవరకూ పనిచేసిన ఎస్సై కె. నీలకంఠానికి కొమరాడ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయింది. ఇంతవరకు గరుగుబిల్లి ఎస్సైగా పనిచేసిన రాజేష్ సీతాన గరం పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన శాంతి భద్రతలపై సిబ్బందితో చర్చించారు.

75 మద్యంసీసాల పట్టివేత



పట్టుబడిన మద్యం సీసాలు

బలిజిపేట: మండలంలోని పదమాయవలస నుంచి పి.చాకరాపల్లి గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 75మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రశాంత్‌కుమార్ సోమ వారం తెలిపారు. పదమాయవలస గ్రామా నికి చెందిన ఎస్.కృష్ణ పి.చాకరాపల్లి గ్రామం వైపు మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తుండ గా సువర్ణముఖి నది వద్ద వాటిని పట్టుకున్నా మని చెప్పారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

పంటకోత ప్రయోగాలతో దిగుబడి వివరాలు

రాజాం: పంటకోత ప్రయోగాలతో పంట దిగుబడి వివరాలు తెలుస్తాయని ఏవో ఎ.రేణుకాసాయి అన్నారు. మండలంలోని ఆగూరులో ముగ్గురు రైతులకు చెందిన పంట పొలాల్లో పంటకోత ప్రయోగం సోమవారం నిర్వహించారు. 5 మీటర్ల పొడవు, వెడల్పు విస్తీర్ణంలోని పంటపొలంలో ప్రయోగం చేప ట్టగా, ఎకరాకు 27 బస్తాల ధాన్యం దిగుబడి వస్తున్నట్లు ఓ అంచనాకు వచ్చారు. ఈ నేప థ్యంలో ఈ ఏడాది వరి దిగుబడి ఆశాజనకం గానే ఉన్నట్లు ఆయన తెలిపారు.

అలరించిన సంగీత కచేరి



ఆకట్టుకున్న వీణవాయిద్య ప్రదర్శన

బొబ్బిలి: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వద్ద సోమవారం సాయంత్రం చేపట్టిన సంగీత కచేరి ప్రేక్షకులను అలరించింది. కేంద్ర పర్యా టక, సాంస్కృతిక శాఖ, భారత నాటక అకా డమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కృష్ణవేణి సం గీత నీరాజనం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ కచేరీలో ప్రముఖ కళాకారులు భమిడిపాటి కనకదుర్గాప్రసాద్ చేసిన వీణవా యిద్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. కళలకు పుట్టినిల్లు అయిన బొబ్బిలిలో ఈ తరహా కార్యక్రమం చాలారోజుల తర్వాత జర గడంతో చూసి, ఆనందించేందుకు ప్రజలు ఉవ్విళ్లూరారు. అనంతరం కార్యక్రమ నిర్వాహ కులు, కళాకారులకు సన్మానించారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

రేగిడి: మండలంలోని కొండవలస గ్రామ కూడలి వద్ద కొత్తగా నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే కంబాల జోగులు సోమవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన బేరి గణపతి తన తండ్రి సంగంనాయుడు జ్ఞాపకార్థం రూ.2.5 లక్షల వ్యయంతో ఈ బస్ షెల్టర్‌ను నిర్మించగా, ఆయనను ఎమ్మెల్యే పిలిచి మరీ అభినందించారు. గ్రామాభివృద్ధికి దాతల సహకారం ప్రశంసనీయమన్నారు.

మెలకువలు పాటిస్తే..
ధాన్యం భద్రం



రాజుపేట వద్ద యంత్ర సాయంతో వరికోతలు చేపడుతున్న రైతు

- ఎలుకలు, కీటకాలతో ధాన్యానికి ముప్పు
- ధాన్యం నిల్వలో జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు

పాలకొండ రూరల్: ఖరీఫ్ వరిపంట కోతలు ముమ్మ రంగా జరుగుతున్నాయి. మరోవైపు కోసిన పంటను నూర్పిడి చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కొంత పంటను విక్రయించి మిగిలిన పంటను కుటుంబ అవసరాల కోసం నిలువ చేసేందుకు అవ సరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఏడాది పాటు ధాన్యం భద్రపరిచేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఎలు కలు, పురుగులు ధాన్యాన్ని తినేసే అవకాశం ఉంది. ధాన్యం నిలువలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవ సాయాధికారి ఎన్ని వాహిని రైతులకు వివరించారు.

తేమ శాతం

ధాన్యం నిల్వలో తేమ శాతం ప్రధానం. ధాన్యం అమ్మకం సమయంలో సిబ్బంది తేమ శాతాన్ని బట్టి గ్రేడ్ నిర్ణయిస్తారు. తేమ శాతం ఎక్కువగా ఉంటే రం గుమారిపోయి బూజు పట్టే అవకాశం ఉంటుంది. అలాగే నిలువ చేసే ప్రదేశంలో తడి, తేమ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి. 14 శాతా నికి మించి తేమ ఉంటే వాటిని బాగా ఆరబెట్టుకోవాలి. అలాగే కీటకాలు, ఎలుకలు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



ఎన్ని వాహిని, ఏఓ

ముక్కు పురుగు

పంట కోయడానికి ముందు నుంచే ముక్కు పురుగు పంటకు నష్టం కలిగిస్తుంది. బియ్యంలో తెల్లని పురుగులుగా కనిపించేవి లార్వా దశలో ఉన్న ఈ పురుగులే. తల్లి కీటకం వడ్ల గింజకు చిన్న రంధ్రం చేసి అందులో గుడ్లు పెట్టి తన నోటి నుంచి వెలువడే కొవ్వు పదార్థంతో రంధ్రాన్ని మూసి వేస్తుంది. లార్వా ప్రౌఢ దశలోని ముక్కు పురుగు గింజ లోపల బియ్యం తింటూ నష్టం కలిగిస్తుంది.

వడ్ల చిలుక

ధాన్యానికి వడ్ల చిలుక ఆశిస్తే ధాన్యం చెడు వాసన వస్తుంది. తల్లి కీటకం వరి గింజలపై గుంపులుగా చేరి గుడ్లు పెడుతుంది. గుడ్లు పగిలి లార్వా గింజ లోపలికి తొలుచుకు పోయి బియ్యపు గింజను తిం టుంది. అనంతరం ప్యూపా దశ చేరక ముందే పైపొ ట్టులో చిన్నరంధ్రం చేస్తుంది. ప్రౌఢ దశకు చేరిన తరువాత ఆ రంధ్రం ద్వార వడ్ల చిలుక బయటికి వస్తుంది. ఇది ధాన్యం మూటలు, వరిపంటను నిల్వ చేసే గిడ్డంగుల్లో అధికంగా కనిపిస్తుంది.



గోదాముల్లో భద్రపర్చేందుకు గోనెసంచుల్లో సిద్ధంగా ఉంచిన ధాన్యం

నుసి పురుగు

దీన్నే పుచ్చ పురుగు లేదా పెంకు పురుగు అంటారు. ఇది గొట్టపు ఆకారంలో చాలా చిన్నదిగా ఉంటుంది. ప్రౌఢ కీటకం ధాన్యం గింజలకు నష్టం కలిగిస్తుంది. ఇది ప్రారంభ దశలో చెత్తను, ఆ తరువాత గింజపై పొరను, ఆ తర్వాత లోపలి గింజను తిని తీవ్ర నష్టం కలిగిస్తుంది. ఈ తరహా కీటకాలు కలిగించే నష్టాలపై అవగాహన పెంచుకోవాలి.

ధాన్యం నిల్వ చేసే పద్ధతి

రైతులు తక్కువ ధాన్యం నిల్వ చేసుకోవాలంటే వెదురు గాదెలు, సిమెంటు గాదెలు లోహపు గాదె లను ఉపయోగించవచ్చు. ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలనుకుంటే గోదాంలు లేదా గిడ్డంగులు వినియోగిస్తే పూర్తి రక్షణ ఉంటుం ది. ఈ నిల్వ కేంద్రాల్లోకి కీటకాలు, తేమ, వర్షపు నీరు పోకుండ జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలుక కన్నాలు ఉంటే గాజు ముక్కలు, సిమెంటుతో పూడ్చి వేయాలి. ధాన్యం నిల్వలకు కొత్త గోనె సంచులు ఉపయోగించం మేలు. గోనె సంచుల పైన, లోపల మలాథియాన్ లేదా ఎండో సల్ఫాన్ ద్రావణం స్ప్రే చేసి ఒక రోజు ఎండబెట్టాలి. ఈ తరహా సంచులు వాడటం వలన కీటకాల నుంచి రక్షణ పొందవచ్చు.

ఎలుకల నుంచి రక్షణ చర్యలు

ధాన్యం నిల్వ చేసే గిడ్డంగి చుట్టూ చెత్త లేకుండా రోజూ శుభ్రం చేయాలి. వివిధ రకాలైన బోనులు, బుట్టలను ఉపయోగించి ఎలుకలను నిర్మూలించా లి. గిడ్డంగి తలుపుల కింది భాగాలకు జింకు రేకులు అమర్చాలి. రంధ్రాలకు వైర్ మెస్ మూతలు అమర్చాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే ఎక్కువ రోజులు ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవచ్చు.



గరుగుబిల్లి: గొట్టివలసలో ఉసిరి చెట్టుకింద పూజలు చేస్తున్న భక్తులు

హరహర మహాదేవ..

కార్తీక మాసం రెండో సోమవారం, కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ కనిపించాయి. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. పరమేశ్వరుడిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే ఆలయాల ముందు భక్తులు బారులుతీరారు. స్వామి వారిని దర్శించుకుని నిత్య పూజలు, అర్చనలు, పంచామృతాభిషేకాలు చేశారు. పలు ఆలయాల్లో కార్తీక దీపారాధన చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొమరాడ మండలం గుంప సోమేశ్వర ఆలయంలో జిల్లా జాయింట్ కలె క్టర్ ఆర్.గోవిందరావు ప్రత్యేక పూజలు చేశారు. - సాక్షి నెట్‌వర్క్



పాలకొండ రూరల్: కోమటిపేటలో ఉన్న సనారీవిశ్వేశ్వర ఆలయంలో కార్తీక పూజలు



జియ్యమ్మవలస: వెంకటరాజపురంలో పూజలు చేస్తున్న భక్తులు



కొమరాడ: గుంప సోమేశ్వర ఆలయంలో పూజాలు చేస్తున్న జేసీ గోవిందరావు



భామిని: నేరడి-బి ఆలయంలో బారులుతీరిన భక్తులు



భామిని: పెద్దదిమిలి ఎండల మల్లికార్జునస్వామి సన్నిధిలో భక్తుల పూజలు

గిరిజన స్పందనకు 23 వినతులు

సీతంపేట: ఐటీడీఏలోని ఎస్.ఆర్.శంకరం సమావేశ మందిరంలో సోమవారం గిరిజన స్పందన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఐటీడీఏ పీఓ కల్పనా కుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 23 మంది వివిధ సమస్యలపై వినతులు అందించారు. గ్రూప్-2 కోచింగ్ ఇప్పించాలని కోరుతూ వజాయి గూడకు చెందిన సరోజిని, గొర్రెలు కొనుగోలుకు రుణం మంజూరు చేయాలని అప్పన్నదొర వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ రోషి రెడ్డి, ఈఈ సింహాచలం, డీడీ మంగవేణి, డిప్యూటీ ఈఓ లిల్లీరాణి పాల్గొన్నారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోండి

భామిని: 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీల్లో పాల్గొ నేందుకు మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎంపీడీఓ జే ఉమామ హేశ్వరి సోమవారం తెలిపారు. 15 ఏళ్లు పైబడిన క్రీడాకారులు గ్రామ సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బాడ్మింటన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీల నిర్వహణకు మండలంలో 9 మైదానాలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

సారాతో మహిళ అరెస్టు

సీతంపేట: పెద్దూరు రోడ్డులో నివాసం ఉంటున్న బలగ రాములమ్మ సారా తరలిస్తుండగా పట్టుకు న్నట్లు ఎస్సై జగదీష్‌నాయుడు సోమవారం తెలి పారు. ఆమె వద్ద 20 లీటర్ల సారా స్వాధీనం చేసు కున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి పాలకొండ కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

108 సిబ్బందికి శిక్షణ

రాజాం సిటీ: స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందికి రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణ సోమవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మేనే జర్ నాజిర్ హుస్సేన్ శిక్షణ అంశాలను వివరిం చారు. కొత్తగా వస్తున్న మార్పులు, సమాచార వ్యవ స్థతో పాటు గుండె జబ్బుతో బాధపడే వారి పట్ల, ప్రసవ సమయంలో గర్భిణుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమంలో చీపురుపల్లి డివిజన్ వోఈలు ఉపేంద్ర, సాయిషణ్ముఖ్, ఓజేటి ఎ.శ్రీనివాసరావు, ఈఎంటీలు పాల్గొన్నారు.

చోడిసాగుపై దృష్టిసారించాలి

రేగిడి: చోడిసాగుపై రైతులు దృష్టిసారించాలని ఏవో జి.మురళీకృష్ణ సూచించారు. మండలంలోని పోరాం, కాగితాపల్లి, ఉనుకూరు, సరసనాపల్లి గ్రామాల్లోని రైతులకు చోడి పంట సాగు చేసే విధానంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ పంటను సాగుచేయడం ద్వారా తక్కువ పెట్టుబ డితో అధిక దిగుబడి వస్తుందన్నారు. ఉడుపు, లైన్ షోయింగ్ ద్వారా మాత్రమే విత్తనాలు నాటుకోవాలని తెలిపారు.

దుడ్డుఖల్లులో 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని దుడ్డుఖల్లు పంచా యతీలో ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీడీఓ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు జరుగుతున్న లబ్ధిని వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా పథకాలకు అర్హులై ఉండి పొందని వారుంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో భాగంగా కళాజాత ప్రదర్శన ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు సీనియర్ సిటిజన్లను సన్మానించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న అధికారులు

భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

భామిని: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థలో అత్యవసరమైన భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఈఈ గిద్దలూరు రవి సూచించారు. మండలంలోని పెద్దది మిలి, ఘనసర, నల్లరాయిగూడ, నేరడి-బి, బత్తిలి, నులకజోడు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న సచివా లయ భవనాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్ భవనాలను పీఆర్ ఏఈ జి.గౌరీశంకర్‌తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. పనుల నాణ్య తపై పలు సూచనలు చేశారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.



నేరడి-బిలో నిర్మాణం పూర్తయిన ఆర్‌బీకే భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

108 వాహనాన్ని అడ్డుకున్న మందుబాబు

వీరఘట్టం: 'నేను రోడ్డుపై నడిచి వెళ్తుంటే నువ్వు హారన్ కొడతావా..' అంటూ ఓ మందుబాబు 108 వాహనాన్ని అడ్డుకున్నాడు. పాలకొండకు చెందిన 108 వాహనం పార్వతీపురంలో సర్వీసింగ్ చేయిం చుకుని సోమవారం తిరిగి పాలకొండ వెళ్తుండగా.. మండలంలోని విక్రమపురం వద్ద రోడ్డుకు అడ్డంగా నడుస్తున్న మందుబాబును చూసి పైలట్ హారన్ కొట్టాడు. దీంతో ఆ మందుబాబు 'నేను రోడ్డుపై వెళ్తుంటే నువ్వు హారన్' కొడతావా అంటూ సుమారు 20 నిమిషాల పాటు వాహనాన్ని అడ్డుకుని హల్‌చల్ చేశారు. దీంతో పైలట్ 100కు డయిల్ చేశాడు. ఇంతలోగా అటుగా వస్తున్న ఇద్దరు పోలీ సులు మందుబాబును మందలించి అక్కడ నుంచి పంపించేశారు.



108 వాహనం ముందు హంగామా చేస్తున్న మందుబాబును పక్కకులాగుతున్న గ్రామస్తుడు

ఓటర్ల జాబితా తయారీపై సమీక్ష

పాలకొండ: ఓటర్ల జాబితాలు రూపొందించడంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పి.సోమేశ్వర రావు అన్నారు. మండలంలోని బీఎల్‌ఓలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబి తాలో తప్పులు సరిచేయడం, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులపై సమీక్షించారు. ఓటరు గుర్తిం పు కార్డులో ఫోటోలు సక్రమంగా లేకపోతే కొత్త ఫొటోలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. బూత్ లెవల్‌లో ఓటర్ల వివరాలు సక్రమంగా పరిశీలన చేయడం ద్వారానే తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయవచ్చన్నారు. ఆయనతో పాటు టీడీ బుచ్చయ్య ఉన్నారు.



బీఎల్‌ఓలతో సమీక్షిస్తున్న తహసీల్దార్ సోమేశ్వరరావు

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

పాలకొండ రూరల్: జగనన్న అర్బన్ లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలను పూర్తిచేయాలని హౌసింగ్ ఏఈ మాధ వరావు అన్నారు. నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటికే కాల నీలో రోడ్లు, మంచి నీరు, విద్యుత్, ఇతర వస తులను కల్పించడం జరిగిందన్నారు. కాలనీలో జరుగుతున్న పనులను సోమవారం ఆయన పరిశీ లించారు. బీబీఎల్, బీఎల్, రూఫ్, శ్లాబు స్థాయిలో ఉన్న నిర్మాణాల తాజా పరిస్థితులపై సమీక్షించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు అందించే ఫిర్యాదులను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



కాలనీలో గృహనిర్మాణ పనులు పరిశీలిస్తున్న హౌసింగ్ అధికారులు

నేడు పట్టాల పంపిణీ

గరుగుబిల్లి: అసైన్డ్ భూమిని సాగు చేస్తున్న రైతు లకు మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళ వారం పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తహసీ ల్దార్ జీవీ జనార్దన్ తెలిపారు. ఎంపీపీ ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరి శర్ల బాపూజీనాయుడు చేతుల మీదుగా రైతులకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మం డల పరిధిలో 347 మంది రైతులకు భూ పట్టాలను పంపిణీ చేయనున్నారు. అలాగే మండలంలోని గిజభ, లఖనాపురం, బురద వెంకటాపురం, తోట పల్లి, కొత్తపల్లి, ఉద్దవోలు, సంతోషపురం, చినగుడ బ, దళాయిలస, తదితర గ్రామాల్లోని ఎస్సీ కుటుం బాల వారికి స్మశానవాటికల నిమిత్తం స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు.

క్రీడాకారులకు అభినందన

సీతంపేట:

జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించిన గిరిజన విద్యార్థులను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కల్పనాకుమారి సోమవారం అభినందించారు. మరింత బాగా ఆడి జాతీయ స్థాయిలో రాణిం చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీడీ మంగ వేణి, డిప్యూటీ ఈఓ లిల్లీరాణి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్, ఏఎంఓ కోటిబాబు ఉన్నారు.

ప్రశంసాపత్రం అందజేత

సీతంపేట: జన జాతీయ గౌరవ దివస్‌ను పురస్క రించుకొని విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను స్థానిక ఐటీడీఏ స్పోర్ట్స్ ఇన్‌చార్జి జాకబ్ దయా నంద్ మిషన్ డైరెక్టర్ రవీంద్రబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న పీఓ కల్పనాకుమారి

ఎన్‌ఆర్‌సీని సందర్శించిన డీఐఓ

పార్వతీపురంటౌన్: పోషకాహార పునరావాస కేం ద్రా(ఎన్‌ఆర్‌సీ)న్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. టి.జగన్‌మోహన్‌రావు సోమవారం ఆకస్మి కంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్ప త్రిలో ఉన్న ఎన్‌ఆర్‌సీలో వివిధ ప్రాంతాల నుంచి చేరిన ఐదేళ్లలోపు పిల్లలను, వారి ఆరోగ్య వివరాలు రికార్డుల్లో పరిశీలించారు. పిల్లల బరువు స్వయంగా పరిశీలించి ఎదుగుదల లోపం, రక్తహీనత, పోష కాహారలోపం వంటి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అన్న విషయాలను తనిఖీ చేశారు. గతం లో ఆస్పత్రిలో చేరిన పిల్లల ఆరోగ్యం ఏమేరకు మెరుగైందో తెలుసుకున్నారు. పిల్లలను తరచూ పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ సం దర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడి అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో బరువు, ఎదుగుదల తక్కువగా గుర్తిం చిన పిల్లలను పూర్తి ఆరోగ్య వివరాలతో ఎన్‌ఆర్‌సీ కేంద్రాల్లో చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో డీపీహెచ్‌ఎన్‌ఓ ఉషారాణి, న్యూట్రిషన్ కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఆర్‌సీలో చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలిస్తున్న డీఐఓ టి.జగన్‌మోహన్‌రావు

సామాజిక బస్సుయాత్ర విజయవంతం చేయాలి

గరుగుబిల్లి: కురుపాంలో ఈనెల 29న నిర్వహించనున్న వైఎస్సార్ సామాజిక బస్సుయాత్రను విజయవంతం చేయాలని మండల కన్వీనర్, ఎంపీపీ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్‌సీపీ పార్వతీ పురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ బస్సుయాత్రకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

8 నుంచి అంగన్‌వాడీల సమ్మెబాట

గరుగుబిల్లి: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబరు 8 నుంచి అంగ న్‌వాడీ కార్యకర్తలు సమ్మెబాట పట్టనున్నట్లు వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ నాయకులు ఎం.సావిత్రి, జి.గౌరమ్మ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు గతంలో ప్రభుత్వమే సరుకులు సరఫరా చేసేదని, ప్రస్తుతం కార్యకర్తలే సరుకుల రవాణా బాధ్యతలు నిర్వర్తించాల్సి వస్తోందని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ కార్యకర్తలకు గ్రాట్యూటీ, పదవీ విరమణ తరువాత రూ.5 లక్షలు చెల్లించాలని, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెబాట చేపడు తున్నట్లు తెలిపారు.